
కారు ఆయన చెల్లాయి. ఆత్రుతగా చూచా రయన, చుట్టు మూగిఉన్న అందరి వైపు దీపపు వెలుగులో ఆయన ముఖంలో తారాడే నీలినీడలు చూచాడు రాజశేఖరం జానకి కన్నులలో నల్లని కన్నీరు చూచాడు. అందరి వైపు పరికించి చూచాడు. ఎవ్వరి ముఖాల్లో ఆత్రుత లేదు. రాజశేఖరం ఆయన చేతుల్ని తన చేతుల్లోకి తీసికున్నాడు; "మాష్టారూ! జానకి అంగీకరించితే ఆమెను వివాహ మాడటానికి నా కేమీ అభ్యంతరం లేదు ఈ విధంగానైనా మీ ఋణం తీర్చుకోగలనేమో; ఆమెకు యిష్టంలేనిపక్షంలో ఆమెకు పెండ్లి చేసే బాధ్యత నాదే మాష్టారూ! చింతపడకం," డన్నాడు రాజశేఖరం

జానకి రాజశేఖరం మాటాడిన దానిలో రెండవభాగం చెవుల పడగానే చెవులు గట్టిగా మూసికొంది. జానకి అభిమతం తెలిసిన మాష్టారు "జానకీ! ఈ పెళ్ళి నీ కిష్టమే కదూ!" అన్నారు నెమ్మదిగా మౌనంగా తలూపింది జానకి. నలుగురి యెందు మంచంమీదనుండే యిద్దరి చేతులు కలిపారు ఆ రోజు తెలివారుఝామునే ఆయన ఈ లోకాన్ని వీడిపోయారు.

ఒక మంచిరోజు చూచుకొని అన్నవరం గుడిలో తాళికట్టాడు రాజశేఖరం జానకి మెడలో. అతి నిరాడంబరంగా జరిగిన బీదవాడి పెళ్ళికి జానకి మేనత్త గారు తప్ప రాజశేఖరం పంపునుండి ఎవరూ రాలేదు. అంతేకాకుండ వదిన గారు 'తా దూరక తలేదు, మెడ కొకడోలట అని పలువురితో వ్యాఖ్యానించటంకూడ రాజశేఖరం వినకపోలేదు; విని మౌనంగా వూరుకున్నాడు. సామాన్యుడిగా పరిగణింపబడ్డ రాజశేఖరంకు జానకిని వివాహ మాడటంతో బీదవాడన్న ముద్ర వేయించుకోక తప్పలేదు. బీదవాడైన రాజశేఖరం ఏడురూపాయల అద్దెయింటికి, ఆతని అక్కయ్యలుగాని, ఇంజనీర్లు అయిన బావగార్లుగాని, కాలేజీ చదువులు వంటపట్టించుకున్న వదినగార్లుగాని వచ్చినట్టు ఆ చుట్టుపక్కలవాళ్ళు ఎవరూ, ఎప్పుడూ అనుకోలేదు. కాని రాజశేఖరం యింటికి వచ్చినా, రాజశేఖరాన్ని 'అన్నా!' అని ప్రేమతో పిలిచినా, నిర్మొషం లేకుండా మాట్లాడి నవ్వించేది సుశీల ఒక్కర్తే. మిగతావారు దారిలో కనపడినాకూడా చాల పని ఉన్నట్టు వెళ్ళిపోతారు.

రాజశేఖ చరిత్ర తిరు వేస్తున్న జానకికి ఒక సంఘటన గుర్తుకు వచ్చి కళ్ళు చెమ్మగిల్లాయి ఒకనాడు రాజశేఖరం ఏదో మంచి సినిమా ఊళో ఆడుతూంటే చూదామని రూపాయిన్నర జేబులో వేసికొని వెళ్ళాడు. సినిమాకు వెళ్ళిన రాజశేఖరం గంటతిరక్కముందే యింటిచేరడం చూచి నివ్వెరపోయింది జానకి. భోజనం చేయకుండా కుర్చీలో




సోమవారంనాడు సాయంత్రం ఆఫీసు నుండి వస్తూనే శేఖరం శెట్టి దగ్గరనుండి పట్టు చీరా, జాకెటుగుడ్డా తీసికొని యిల్లు చేరాడు. ఇల్లు చేరేసరికి రాఘవయ్యగారు కుర్చీలో కూర్చుని జానకితో ఏదో మాటాడుతున్నారు రాజశేఖరం వస్తూనే నమస్కరించాడు ఆయన పలుకరించారు. "ఏమోయి! అల్లు[illegible] నీ సంగతేమీ [illegible]దు. ఊళ్ళో చెల్లెలు పెళ్ళి అవుతూంటే నీవు సమ్మెచేయడం ఏమీ బాగాలేదు. ఇవ్వాళ్ళ నీ చెల్లెలు 'శేఖరం అన్నయ్య రాలేదేం మామయ్యా?' అనికూడ అడిగింది," అన్నారు.

రాజశేఖరం కుర్చీలో చేరగిలపడి, చీరపొట్లం జానకి చేతికిచ్చి "నేను సమ్మె చేస్తున్నానని ఎవరన్నారు? మీరు రావద్దన్నా పెళ్ళి జరిగే రాత్రి వస్తాను. మా చెల్లాయికికూడ ఆ విషయం చెప్పండి," అన్నాడు.

రాఘవయ్యగా రాశించిన సమాధానం రాకపోయేసరికి కాస్త నిరుత్సాహపడి అన్నారు: "పెళ్ళంటే మాటలా? ఎంతపనీ? ఎంతకథా? ఎన్నిపనులో చూచుకోవాలి. నారాయణరావు ఒక్కడూ చూచుకోగలడూ? నీవన్నా కాస్త నాలుగురోజులు సెలవుపెట్టి సాయపడరాదుటయ్యా?" అని

రాజశేఖరంలో సహనం చచ్చిపోయింది.

"మామయ్యగారూ! మీ రింతమంది ఉండగా జరగాల్సినపెళ్ళి నేనొక్కడిని

లేకపోతే ఆగిపోతుందా? జరగాల్సిన దేదీ ఆగిపోదు. నేను వచ్చి ఆయింటిలో కల్ల పెత్తనం చేయకపోయినా సుశీలపెళ్ళి జరిగితీరుతుంది. అయినా ఎవరికీ లేని చింత మీకెందుకు? మీరమాయకంగా అడుగుతున్నారుగానీ మీకు తెలియని దేముంది యిందులో?" అన్నాడు.

"ఆ ఇంటిలో ఉన్నవారి కెవ్వరికీ నీగురించి తెలిసికునే అవకాశం ఉండదు బాబూ! కాని నీతత్వాన్ని తెలిసినవాడిని కాబట్టి నిజాన్ని తెలుసుకో ప్రయత్నిస్తున్నాను,"

రాజశేఖరం తుళుక్కుపడి, "ఈ విషయం మీకెవరుచెప్పారు?" అన్నాడు.

"ఒకరు చెప్పనవసరంలేదు బాబూ! నిజాన్ని తెలిసికోవా లనుకుంటే ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది." అన్నాడు రాజశేఖరం మౌనం వహించాడు.

"నే నెందుకు వచ్చానో తెలుసా?" అన్నా డాయన అర్థంకానట్లు చూచాడు రాజశేఖరం.

"ఎవరూ నిన్ను పెళ్ళికి పిలువలేదని నీవు దూరంగా ఉండటానికి వీలులేదు నేనీ పెళ్ళికి నిన్ను, జానకినీ స్వయంగా పిలుస్తున్నాను పెళ్ళి జరిగే నాలుగు రోజులూ నీవక్కడే ఉండాలి." అన్నాడు.

"మీ కందరికీ దూరంగా ఉండాలి పెళ్ళికైనా రాకూడదు, అని నేననుకునే వాడినైతే ఈ ఏర్పాట్లు అన్నీ ఎందుకు చేస్తాను. జానకీ! కాశీతంబోళ్ళం మామయ్య కియ్యి మీ రెవరు రావద్దన్నా పెళ్ళి జరిగే రాత్రి ముహూర్త సమయానికి వస్తాను." అన్నాడు చీరపొట్లం అతని చేతి కిస్తూ.

"అదేమిటీ? పెళ్ళింకా రెండురోజు లుంది. ఈ రెండురోజులూ నీవక్కడే ఉండాలి," అన్నా డాయన చీర చూస్తూ.

"క్షమించు మామయ్యా! నేను రాలేను; నన్ను బలవంత పెట్టవద్దు. పెళ్ళికి వస్తాననిమాత్రం సుశీలతో చెప్పండి" అన్నాడు.

రాఘవయ్యగారు రాజశేఖరాన్ని ఏమీ అనలేకపోయారు.

## 3

సుశీల పెళ్ళికి ఏర్పాటన్నీ చాల ఆర్భాటంగా చేశారు నారాయణరావుగారు. మగపెళ్ళివారి తరపునుండి సుమారు ఏభైమంది వచ్చారు. ఆడపెళ్ళివారి తరపున సుమారు ఏభైమందీ ఉన్నారు. అందరికీ నారాయణరావు తన యింటి పక్కగా రెండిళ్ళలో విడుదులు ఏర్పాటు చేశాడు. ప్రతిఒక్కరికీ [illegible] జరపడానికి తన బలగాన్ని వినియోగించాడు. పెళ్ళి ఏర్పాట్లు చేయడంలో ఆయనకు ఊపిరి పీల్చుకోడానికికూడా తీరికలేకుండా పోయింది. పేకాటరాయుళ్ళు అంతా ఒకచోట విడిదిచేస్తే, కబుర్ల రాయుళ్ళంతా ఒకచోట చేరారు. రేడియోపాటలు, సినిమాకబుర్లు, పెద్ద అనుభవాలు ఆ

